**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.17.12.2018.**

# <u>మతి స్థిమితం లేని బాలికపై అత్యాచారం చేసిన కేసులో</u>

# <u>నిందితునకు 10 సు॥లు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో 2015వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.115/2015 సెక్షన్ 376(2)(ఎల్) ఐ.పి.సి** మరియు సెక్షన్ 6 ఆఫ్ పోక్సో కేసులో నిందితుడైన నెల్లూరు జిల్లాకు చెందిన నక్కల సుందర్ అలియాస్ మనోజ్(20)పై నేరం రుజువైనందున ఈ రోజు అనగా ది.17.12.2018న 3వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు (ఏ.సి.బి. కోర్టు) వారు నిందితునకు 10 సం॥లు జైలు శిక్ష మరియు రూ.2,000/- జరిమానా విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, ఆర్.ఆర్.పేటకు చెందిన 18 సంవత్సరాల మతిస్థిమితం లేని బాలికను ది.01.04.2015న పూసలు అమ్ముకునే పై నిందితుడు మతిస్థిమితం లేని బాలికలను డాబామీదకు తీసుకుని వెళ్ళి ఎవ్వరూ చూడకుండా బలవంతంగా బాలికపై అత్యాచారం చేయడం జరిగింది. పై జరిగిన సంఘటన గురించి బాలిక తల్లి అయిన నబ్బా దానమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అయిన శ్రీ బి.బాలమురళీ కృష్ణ గారు కేసును నమోదు చేసి, దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్టు చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన నెల్లూరు జిల్లాకు చెందిన నక్కల సుందర్ అలియాస్ మనోజ్(20)పై కేసు నిరూపించ బడటంతో, 3 వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు (ఏ.సి.బి. కోర్టు) ఇంచార్జి అయిన శ్రీమతి బబిత గారు, ఈ రోజు అనగా ది.17.12.2018న నిందితునకు 10 సం॥లు జైలు శిక్ష మరియు రూ.2,000/- జరిమానా విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున ఎ.పి.పి అయిన శ్రీ దోనేపూడి సాంబశివ రావు గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాసరావు గారి పరివేక్షణలో సి.ఎమ్.ఎస్ ఎ.ఎస్.ఐ మరియు కానిస్టేబుల్ సహకారంలో 17 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---